# ఉన్మత్తుని ఆదర్శలోకం

సాయంకాలము నాలుగు గంటలకు కొండగట్టుకు షికారు బయలు దేరాను. ఓ చిన్న ఇసుకవాగులో కాలి బాటకు ప్రక్కగా చతికిలబడ్డాను. ఆకాశం కొంచెం మేఘావృతమై వాతావరణం చల్లగావుంది. కొండచరియల్లోంచి చెట్ల మీదుగా గాలి తెరలు తెరలుగా చల్లగా వీస్తున్నది. ఇసుకలో మేనువాల్చి, చేతి మీద తల ఆనించి గులకరాళ్లతో ఆడుతూ, పడుకున్నాను. ఉల్లాసకరమైనవాతావరణం కావటంమూలాన మనసు రకరకాల ఆలోచనలతో గంతులేస్తూవుంది.

కొంచెందూరంలో - ఓయువతి - బట్టలు కొంచెం నలిగినట్టున్నా - ఆధునికపద్ధతిలో వేషధారణగావించి ఆలోచనాపూర్వకంగా ప్రక్కనున్న దారివెంబడి వస్తున్నది. సహజంగా అందమైన ఆ యువతికి చెదురుతున్న ఆ ముంగురులు, విలాసమైన ఆ నడక మరింత సోయగాన్ని చేకూరుస్తున్నవి. కాళ్లకు చెప్పులున్నాయి. చదువుకున్నదని తోచింది. దరిదాపుల్లోకొచ్చింది. ఆమె నా వునికిని గమనించిన సూచనలు కన్పిస్తున్నవి. మొహాము క్రిందకు దించి, అప్పుడప్పుడు అవతలవైపుకు తిప్పుతూ నడకవేగం కొద్దిగా హెచ్చించి చకచకా నడిచివస్తున్నది.

నే నలాగేపడుకునివుండి "ఏమండోయ్! అన్నాను. వినిపించలేదేమో మరి, కొద్దిగా కదలికలో మార్పున్నా—ఆమె అలాగే వెళ్ళిపోతున్నది. ఇప్పటికా యువతి నన్ను దాటి నాలుగైదు గజాల్లో వుంది.

"ఏమండోయ్, మిమ్మల్నే!" అన్నాను గొంతు పెంచి. ఆమె వెనక్కి తిరిగి నావంక చూసి మళ్ళీ తలప్రక్కకు తిప్పి అన్నది. "మీ రెవరో నాకు తెలియదు...ఎందుకు పిలుస్తారు?"

"మీ రెవరో నాకూ తెలియదు, అయినా పిలిచాను" ఆమె కొంచెంసేపాగి మళ్ళీ నావైపు చూసింది. కొంత కలవరపాటుతో అన్నది:

"మీది వూరే అనుకుంటాను. నేను... వూరు పోవాలి. ఇక్కడికింకా రెండు మైళ్లదాకా వుంది. చీకటి పడోస్తోంది, వెళ్తాను."

"మీరు వెంటనే వెళ్ళిపోవటానికి కాదు నేను పిలిచింది" అన్నాను. తటపటాయించి మళ్ళీ అంది:

"మీ వుద్దేశ మేమిటో...అర్థం కావటల్లేదు"

"అబ్బే, ఏం లేదు...నాకేమీ తోచటం లేదు. కొంచెం కబుర్లు చెప్పుకుంటూ కూర్చుందామని."

## పి. ధర్మారావు

ఈసారామె వదనంలో కొంత ప్రసన్నత తొంగిచూసింది.

"మీరు స్టూడెంటులా వున్నారు... అయినా ఇలా ఒంటరిగా పోయే ఆడవాళ్లని పలకరించటం ఏమంత..."

ఎంతకీ ఆ వాక్యం పూర్తిచెయ్యదేం! "ఏమిటి వుద్దేశ్యం!" అన్నాను: "ఏమిటి మీ రనేది? ఈ సమయంలో ఇటు ఎవరు పోతున్నా 'ఏ' వూరుకి?', 'ఎక్కడికి పోవాలి?'—ఇలాంటి వేవో ప్రశ్నలువేసి కొంత కాలక్షేపానికి తప్పకుండా ప్రయత్నించేవాణ్ణి. అందులో మీలాంటి వయస్కులు కనపడటంమూలంగా కొద్దిసేపు కూర్చోపెట్టి మాట్లాడదామని బుద్ధిపుట్టింది" అని ఆమెవంక చూశాను. ఆమె ముఖం దించుకుంది.

"అయినా, మొగవాళ్ళయితే అనుకోవచ్చు, కాని స్త్రీలతో ఇలా సంభాషణకి దిగటం..."

ఇక్కడే నా మతి పోతున్నది... "మొగాళ్లా, ఆడాళ్లా అంటా రేమిటండీ? ఆడాళ్ళకి మాట్లాడటం చేతకాదా ఏమిటి? కాస్సేపు కాలం గడపటానికి ఆడా, మగా తేడా ఎందుకుండాలి అని?"

కొంచెంసేపాగి మళ్ళీ అన్నాను.

"ఇంతకీ మీరేదో [illegible] నాకు భయపడుతున్నారులా వుంది. అంతకీ అవసరమైతే మిమ్మల్ని మీ వూరువరకూ పంపించొస్తాను, నాకీ ప్రాంతం సుపరిచితం. అసలంత భయంవున్నవాళ్లు ఒంటరిగా పోవల్సి ఎందుకు వచ్చిందో?"

"నేను...పట్నం కాలేజీలో సెకండియరు చదువుతున్నాను. శెలవలకి ఇంటికి రాబోతూ మా నాన్నకి వుత్తరం రాశాను: 'ఫలానా తేదీనాడు బండికి వస్తానూ, స్టేషనుకు రావల్సిందీ' అని. కాని ఆయ నెందువల్లో రాలేదు. గంటసేపు చూసి, కార్యాంతరాలవల్ల రాలేకపోయుంటారని నేనే బయలుదేరి వొచ్చేస్తున్నాను." చాలా చలాకీగా వుంది కంఠం.

"నే ననుకున్నట్టే, చదువుకున్న వాళ్లు కూడా అన్నమాట. అయితే కావల్సినంత మేటరు వుదుతుంది మాట్లాడుకోడానికి"

ఆమె అలాగే నిలబడివుంది. కూర్చోమంటే కూర్చోలేదు. ఇందాకటినుంచి పడుకునున్న నేను లేచి రబ్బిష్ దిబ్బ కానుకుని కూర్చున్నాను. ఇద్దరి మధ్య మౌనంలో ఒకనిమిషం గడిచింది. చివరకామె అంది:

"కొత్తగా వుంది. ఇదివరకెప్పుడూ ఇలా స్టూడెంట్సుతో మాట్లాడలేదు"

"చాలా 'రిజర్వుడు' గా వుంటారన్నమాట. ఎవ్వరితోనూ మాట్లాడరా అసలే?"

"అంటే మా లేడీ స్టూడెంట్సుతో మాట్లాడకేం!..." నవ్వింది.

"మరింకా కొత్తేమిటి?"

"మరింకా కొత్తేమిటేమిటి! ఆడవాళ్లతో మాట్లాడితే ఎందుకు కొత్తగావుంటుంది? కాని ఇలా మగవాళ్లతో కూర్చుని మాట్లాడుతుంటే లోకం చాలా అర్థాలు తీసుకుంటుందని భయంగాని..."

"అబ్బబ్బ! నా మతి పోగొడ్తున్నారు. మీరు చెప్పేదేమిటో ఒక్కముక్క అర్థం కావటల్లేదు నాకు. ప్రపంచంలో అనేకమంది వ్యక్తులు అనేక కారణాలవల్ల అనేక చోట్ల ఒకరికొకరు తటస్థపడుతుంటారు, కాస్సేపు మాట్లాడుకుంటారు, వెళ్ళిపోతారు. అంతేగాని ఆడా, మగా తేడా ఏమిటి ఇందులో?"

"అబ్బ! మీరు మరీ ఏం తెలియనివాళ్లలా మాట్లాడతారేం?" సన్నగా నవ్వింది.

"నాకు నిజానికి ఇంతకి మించి ఏం తెలియదు".

"అయితే మీరు మామూలుమనుషులు కావట్టుంది. ఆకాశంలోనుంచేమైనా వూడిపడ్డారా, లేకపోతే పిచ్చివాళ్ళా?" తెల్లగా, గలగలా నవ్వింది.

"ఏమో" అన్నాను, నాకూ అర్థంకాక.

(30-వ పేజీ చూడండి)

---

గృహిణి అరగంట సేపు చెప్పినా మనం వినుకోవటానికి వీలులేదు. కానీ స్త్రీలకి వ్యతిరేకంగా పరిణమించే ప్రసంగాలు మటుకు చాలా విచారాన్ని కలుగజేస్తున్నాయి. ఒక ప్రసంగంలో ఒక యిల్లాలు స్త్రీలకు వంటయిల్లే స్వర్గమని చెబితే వెంటనే మరో యిల్లాలు మరో ప్రసంగంలో స్త్రీలు సమాజసేవ చెయ్యాలని చెప్పటం చాలా హాస్యాస్పదంగా వుంటుంది. అంతే కాదు, కొన్ని విషయాలమీద చర్చలు, ఉపన్యాసాలు ప్రసంగాలు స్త్రీలకు ప్రత్యేకిస్తూ వారి అభిరుచులు అంత నిర్జీవంగా పేలవంగా వుంటున్నాయనే అభిప్రాయాన్ని కలిగించటముకంటె మామూలు శ్రోతలందరికీ అని చెబుతూ ఉల్లాసాన్ని కలుగజేస్తే బాగుంటుంది. ★

# ★ ఉన్మత్తుని ఆదర్శలోకం ★

ఇద్దరం కాస్సేపు మాట్లాడలేదు. ఆమె నావంక చూస్తూనేవుంది నిలబడివుండి. నే నన్నాను:

"ఒకళ్ళుకూర్చుని, ఇంకొకళ్లునించొని ...ఏం బాగో లేదిది. మీరు కూర్చోదలచక పోతే నాతో ఏం మాట్లాడక్కర్లేదు, వెళ్ళి పోవచ్చు. ఏమిటి, ఇందాకనుంచికూచోండి స్వామీ అని చెప్తోంటే..."

"స్వామీ ఏమిటి, ఆడవాళ్ళని? దానికి స్త్రీలింగపదం లేదా ఏమిటి గోడక" అంటూ నాకు ఓ పక్క నాలుగుగజాలదూరంలో కూర్చుంది నవ్వుతూనే.

"చంపేశారు. స్వామినీ, గీమినీ అంటూ వింతలేనట్టుంది" అన్నాను నవ్వుతూ. కాస్త వొంగి అందుకున్నాను.

"నిజం చెప్తున్నాను, మీరు చాలా అందంగా వున్నారు. అవునా? నేనుకూడా బాగానే వుంటానని మావాళ్ళంటారు. ఈ ప్రకృతి ... మనం ... ఈ సౌందర్యాన్ని చూస్తే నిజంగా...ఓ తాజమహాల్ని చూసి నప్పుడు మనిషి పరవశించెందుతాడు. మరి ఇంత దివ్యమైనప్రకృతి ఒడిలో సజీవులైన ఇద్దరు సౌందర్యమూర్తులింత హాయిగా వుండటంచూసి, మనిషి నిజంగా ఏమై పోవాలి?"

ఆయువతి ఆ అందమైనకళ్ళెత్తి నావంక చూసింది.

"కాని చూసినవాళ్ళు మనల్ని అనుమా నిస్తారు...లేకపోతే ఏభార్యాభర్తలో అను కుంటారు"

"అదేమిటి? అక్కడే మీరు పన్ను చంపేస్తున్నారు. స్నేహితులో, పరిచ యస్తులో ఇలా షికారుకొచ్చారనుకో వచ్చుగా. ఇద్దరు స్నేహితులు ఇలా బయటి కొస్తే వాళ్లు బావా, బావమరదులో, మామా అల్లుళ్ళో, అన్నదమ్ములో అయివుండాలా? మనం ఆడా, మగా కనుక స్నేహితులో, అన్నా చెల్లెళ్ళో—ఇంకెవరో అయ్యే అవ కాశం వుందిగాని, అన్నీ వొదిలి ఒక్క భార్యాభర్తలే అని ఎందు కనుకోవాలి?"

"అబ్బా, ఇంకెట్లాగండీ మీతో? ఒంట రిగా ఇలా షికారుకు భార్యాభర్తలు కాక పోతే మరెవరు వస్తారనుకుంటారు?"

"అలా కాదు, నే చెపుతా వినండి. భార్యాభర్తలు షికారుకు రావచ్చు. లేదా ఇంట్లో నే కూచోవచ్చు. అంతేకాని ఏకాం తంగావున్న ప్రతి స్త్రీ పురుషుల్ని చూసి భార్యాభర్త లనుకోట మేమిటి, అర్థం లేకూ?"

ఆమె నవ్వింది, నేనూ నవ్వాను; ఇద్దరం నవ్వాము. నే నన్నాను:

"కాకపోయినా, ఇతరుల్ని పోనీ అట్లాగే అనుకోనివ్వండి. కృత్రిమమో, సహజమో కొంతసేపైనా గొప్ప ఆనందంపొందుతారు"

"సరీగ్గా అదే జరగదని నే నింతవరకూ చెప్పేది! దక్కని ఒక జంటను చూసి మురిసిపోగలస్థితిలో లేదు లోకం మరి మీ రనుకున్నట్టు."

"అదేమిటి? చూసి ఏ మనుకుంటుం దంటారు?" తెల్లబోతూ అడిగాను.

"ఒక రకమైన 'జలసీ' ఫీలవుతుంది"

"అరె! ఈ లోకంలో అందుబాటులో వున్నదేగా ఈ ఆనందం. ప్రతి భార్యా భర్తలకీ, 'జలసీ' దేనికి? మీ రేదో తప్పు అర్థం చేసుకున్నట్టున్నారు. లోకాన్ని చాలా నీచంగాను, హేయంగాను తీసేస్తు న్నారు..."

"అవును, వున్న విషయమే అది. ఈ లోకంలో ప్రతి అందం, ఆనందం మను షుల చేతుల్లో పడి వికృతరూపాలుపొంది తమ సహజ స్వరూపాల్ని శీర్షించేసుకు న్నాయ్. హేతువాదందృష్ట్యా ఏ విషయం ఎంత నిరాధారమవుతోందో అంత బాగా ఆ విషయాన్ని నమ్ముతాడు మనిషి."

"నిజమే, ఏమో!" నాకు ఆశ్చర్యం వేసింది.

ఎవరో వస్తున్నట్టు అలికిడి తగిలి ఇద్దరం ఆవైపు చూశాం. గభాల్న ఆ యువతి లేచి నిలబడింది. ఎందుకబ్బా! కొంత కలవరపడు తున్నట్టు కూడా కనపడుతున్నది.

ఆ వస్తున్న వ్యక్తి పంచెకట్టి, భుజాన కండువా వేసుకుని చేతిలో కర్రతో సహా గబగబా నడిచివస్తున్నాడు. దగ్గరలో కొచ్చాడు.

"ఆయనే మా నాన్న, నే నింక వెళ్తాను" అందామె.

"ఒహో! సరే, ఏమిటలా...వున్నారేం మీరు?"

"ఇవ్, వూరుకోండి"

"బయలుదేరి వచ్చేస్తున్నావా అమ్మా! నా పని తగలెయ్య, ఇట్లావుంది. ఆడు... ఆ పెద్దిగాడు, ఆడి మొకం తగలెయ్య, పొద్దునపోయి కుప్ప కొడి కిప్పుడువచ్చాడు. ఇకాణ్ణి అక్కడపెట్టి నువ్వ కంగారుపడతా వేమో నని అక్కడికి గబగబా నే వచ్చా" అన్నా డాయన గుక్కతిప్పుకోకుండా. అని నావంక చూసి ముఖం తిప్పుకున్నాడు.

"పర్వాలేదులే నాన్నా! మనం వెళ్దాం. పాపాను రేపు పాలేరుని పంపి తెప్పిం చొచ్చు, సేపమలోవుంచా.

"అట్లాగేలేమ్మా! ఈయన...ఎవరు?" నా వంక చూడకుండానే అడిగాడు.

"ఆ, ఈవూరు వారేనట. నిలిపి ఏదో అడిగితే సమాధానం చెప్పి...రాబోతున్నా. ఇంతలో నువ్వు వచ్చావు"

"నిలిపి అడగటమేమిటి?, ఎక్కడా నూడలా, ఒంటరిగా వస్తున్న ఆడగూతురు గదా, మీకేం పనండీ మాట్లాడించటానికి?" అన్నా డాయన నా వైపు తిరిగి. ఏమిటి? మొహం మాడ్చుకున్నాడేం?

"ఏమిటి, మీరంతా ఏదో తరహాగా మాట్లాడుతున్నారు. ధస్తున్నా నర్థంచేసుకో లేక. ఒంటరిగాపోతూంటే మాట్లాడించ టానికేం, మాట్లాడ్డానికేం? ఏం వూసుపోక ఏవూరండీ? అన్నానేమో, అదే కొంచెం మాటల్లో దిగాము సరదాగా"

"బాగుందయ్యా తెలివితేటలు! బిక్కు బిక్కుమని వొస్తున్న ఆడమనిషిని బట్టుకుని యేంటో సర్దాగా పలకరిచ్చావంటావేంటి? కొంచెమైనా గుణముండక్కర్లా?" హుంక రించాడాయన.

"ఇప్పుడేంపోయిందిలే, రా నాన్నా! మనం వెళ్దాం" అంది ఆ యువతి కలవర పాటుతో, సర్దాలనే వుద్దేశ్యంతో.

"ఊహు, అదిగాదు. ఏదో సర్దుకుపోక 'సర్దాగా పలకరిచ్చా'నంటాడేంటి సిగ్గన్నా లేకుండా."

నాకు ఒళ్లు మండిపోతోంది, ఏమిటా అనవసరంగా మాటలు మిగులుతాడూ అని. విసురుగా అన్నాను.

"సిగ్గెందుకండీ, సిగ్గు! నేనేం ఘోరం చేశానని సిగ్గుపడాలంటారు? మీ అమ్మాయేం పసిపిల్ల కాదుగదా, ఆ బంగారంగట్రా ఎత్తుకుపోవటానికి! ఆమెతరపున యేమిటో రక్షించేవాడిలాగా వకొల్తా పుచ్చుక మాట్లాడతా రేమిటి? ఆమెసంగతామెకి తెలి యదూ, మధ్య మీకెక్కడైందిబాధ?"

మా మధ్యవస్తున్న ఈ అవాంఛనీయ పరి ణామానికి, పాపం ఆ అమ్మాయి చాల గల్లంతుపడుతున్నట్టుంది. "మీకైనా వుండ క్కర్లా?" అన్నట్టు నావంక బింకంగా, విసుగ్గా చూసింది.

"ఓ, అంతవరకొచ్చిందీ? ఆడగూతు రన్నా లేకుండా, అట్లావాగి ... ఏమిటా పొగరు?" చేతులు మసుస్తున్నట్టున్నాడు.

"ఆడగూతురు, ఆడగూతురంటా రేమి టండీ? ఆడగూతురైతే కానిపనేం చేశా న్నేను? తిట్టానా కొట్టానా? ముద్దెట్టు కున్నానా?" అన్నా తేలికగా నవ్వుతూ.

ఇంతలో ఆయన గబగబావచ్చి చెంప

(55-వ పేజీ చూడండి)

ప్రతిఒక్క ప్రేక్షకుని మనస్సు కదల్చి వేస్తవి. ఈ రోజుల్లో చిత్రాలు రాణించుటకు పెద్ద హీరోలకన్న 15 సం॥ లోపల పిల్లలే కారకులని ఇప్పటికైనా డైరక్టర్లు గుర్తించుట మేలు.

అంకెం కృష్ణారావు,
— తెనాలి.

* * *

"మధురం మధురం మనోహరం" అన్న యిరవుసాంపైన పాటను ఆధారంగా కలిగిన 'అమరసందేశం' సందేహం లేకుండా 'మధురం మధురం మనోహరమే! తెలుగు చిత్రరంగంలో ఒక గొప్ప సంగీతమయ చిత్రం నిర్మించినందుకు సాహిణీవారు అభినందనీయులు. ఉత్తమస్థాయినంతా గుత్త పుచ్చుకున్న చిత్రం అమరసందేశం.

రచయితలు తాపీ, శ్రీశ్రీ, ఆరుద్రగార్లు మాటలూ పాటలూ ఉత్తమస్థాయిలో నుండేటట్లు కష్టించి సృష్టించారు. రచనా రమణిని ప్రాసలనెడి కాసులపేర్లతో అందంగా అలంకరించారు. కొన్ని పాటలలో సాహిత్యం సన్నగిల్లింది.

బైజూబావరా చిత్రంలోని కొన్ని ఘట్టాలను కాపీచేసినా వాటికన్నా బాగా చిత్రించారు.

'ఆదుర్తి'దర్శకత్వం అమోఘంగా వుంది. క్రొత్తవారైనా సిద్ధహస్తునిలా ప్రవీణత చూపారు. ప్రతి చిన్న విషయాన్ని కూడా గుర్తులో పెట్టుకొని జాగ్రత్తగా నిర్వహించారు. ఆదుర్తిని మంచి దర్శకుల జాబితాలో చేరుస్తూ అభినందించాలి.

ఈ చిత్రానికి సంగీతం ప్రాణప్రదమైంది. సంగీతదర్శకులు కేల్కర్, ప్రసాదరావుగార్లు అమోఘ కృషిచేసి, వుత్తమస్థాయిలో సంగీతాన్నిచ్చారు.

నిర్మాతలు నారాయణద్వయం అభినందనీయులు.

సాహిణీసంస్థ శాశ్వతమై వాహినీలా రాణించి, ఉత్తమచిత్రాలింకా ఎన్నో అందజేయగలదని ఆశిస్తున్నాను.

వాడ్రేవు గవర్రాజు,
— రాజమండ్రి.

* * *

'సంగీతం మానవుల కర్తవ్యాన్ని మరపించడానికి గాదు; మరుగు తేవడానికి - అన్నది నిజంగా 'అమరసందేశం.' మాటలు, కొన్ని పాటలు, చాల బావున్నాయి. కొన్నిచోట్ల పేలవంగావున్నా సంగీతం బాగానే వుంది. ఫొటోగ్రఫీ ముచ్చటగా వుంది. తెరమీద తరాలు మారిపోతున్నా, మేకప్ మాత్రం మారకపోవడం ఆశ్చర్యంగానే వుంది.

విక్రమదేవరాయలుగా ముక్కామల నేనియేమాత్రం రాణించలేకపోయాడు. రేలంగి హాస్యం, పద్మిని నృత్యాలు లేకపోయినట్లయితే, కథావస్తువు బలపడి, చిత్రం పూర్తిగా రక్తికట్టేది. దర్శకునికి యింకా పూర్వపు వాసనలు పోయినటు లేదు. 'బైజూ బావరా' తో పోటీ జేయలేకపోయినా సరాసరిన చిత్రం బాగానే వుంది.

కె. మారుతిరామిరెడ్డి,
— చీరాల.

* * *

ఆదుర్తివారి దర్శకత్వంలో తయారయిన యీ "అమరసందేశం" ప్రజలకుగూడా ఓక సందేశాన్ని అందివ్వగలదనుటలో సందేహం లేదు. చిత్రం ఫరవాలేదు. విక్రమదేవ రాయలు పాత్ర ధరించిన ముక్కామలనేని రాధాకృష్ణమూర్తిగారి నటన ప్రశంసనీయంగా వుంది. విద్యానాథ్ గా అమర్ నాథ్ నటించాడేగాని జీవించలేకపోయాడు. హేమాంగినిగా పద్మిని, శారదగా శ్రీరంజనిల నటన బాగా వున్నది. కమల్ ఘోష్ గారి ఫొటోగ్రఫీ చిత్రానికి ఒక హైలైట్. ప్రసాదరావు, కేల్కర్ల మ్యూజిక్ వినసొంపుగా వున్నది. 'ఆదుర్తి' దర్శకులలో ఒక వుత్తమదర్శకుడు కాగలరని ఆశించవచ్చు.

దేగా రాధాకృష్ణనాయుడు,
— నెల్లూర్.

* * *

సాహిణీవారి "అమరసందేశం" చిత్రం కథ శ్రేష్ఠమైనది. చిత్రం మొదటినుంచి చివరివరకు విసుగులేకుండా యీ చిత్రాన్ని సృష్టించిన దర్శకులు ఆదుర్తి సుబ్బారావుగా రభినందనీయులు. అమరనాథ్ నటనా చాతుర్యాన్ని యీ చిత్రం యినుమడింపజేస్తూంది. భజగోవిందంగా రేలంగి నటన వర్ణనాతీతం. శారదగా శ్రీరంజని బాగానే నటించింది. ముక్కామలనేని రాజు పాత్రకు అనర్హుడని చెప్పితీరాలి. మాష్టరు మోహను, విజయలక్ష్మి చక్కగా నటించారు. "దయామయి శారదా," "ఏరీ నారేరీ మానారేరీ", "ఝుణఝుణ నీ అడుగుల తాళం", అను పాటలు బాగున్నవి. ఫొటోగ్రఫీ అంతగా బాగులేదు.

కావిపల్లి సత్యేశ్వరరావు,
— పుల్లాపురం.

* * *

ఇది సంగీత ప్రాముఖ్యము గల చిత్రం. "మల్లీశ్వరి" తరువాత యిటువంటి చిత్రము రాలేదు. చిత్రము చాలా బాగున్నది. అమర్ నాథ్, పద్మిని, శ్రీరంజని బాగా నటించారు. రేలంగి హాస్యము చక్కగా పోషించాడు. ఛాయాగ్రహణం ఫరవాలేదు. ముఖ్యంగా ఎ. ఎమ్. రాజా పాడిన పాటలు, చెవుల కింపుగా నున్నవి. ఆదుర్తి దర్శకత్వము మామూలుగా వున్నది. మొత్తమునకు యిదియొక ఉత్తమ సంగీత చిత్రమని చెప్పవచ్చు.

కాటి పరంధామ్,
— విశాఖపట్టణం.

★

# ★ ఉన్నతుని ఆదర్శలోకం ★

(30వ పేజీతరువాయి)

మీద ఘుర్ఘుఘుర్మణ రెండు దెబ్బలు వేశాడు నన్ను. నాకు నవ్వాగటంలేదు, ఏమిటో ఈమనిషి ఇంతఅర్థం కాకుండా వున్నాడూ అని. విపరీతంగా నవ్వాను. ఇప్పటిదాకా ఇంకేం కొంపమీదకు వస్తుందో అని బెదిరిపోతూ చూస్తున్న ఆ అమ్మాయి అంది:

"ఏమిటి నాన్నా, అలా తొందరపడతావు? ఇప్పుడాయ నేమన్నాడని, అనవసరంగా దెబ్బలాట? మన దారిన మనం పోక" అని నావంక జాలిగాను, ప్రార్థనాపూర్వకంగానూ తిరిగి "మా రవరో మే మెవరో తెలియకుండానే ఇంత జరిగింది. ఏమనుకోకండి. మరిక పోయొస్తాము" అంది.

"అల్లాగే, ఏం ఫర్వాలేదులెండి" అని ఇంకా నవ్వుతూనే వున్నాన్నేను. కాస్తే ఇప్పటివరకూ నవ్వుతున్న నన్ను చూసి గాబోలు, వెళ్లబోతున్న ఆ పెద్దమనిషి అన్నాడు:

"ఆ, అసలెవడో పిచ్చాడులాగుంది, ఆ నవ్వు అదీ చూస్తే. అనవసరంగా వాడు లోకి దిగాం. ఇకరా అమ్మాయిపోదాం"

ఆమె నావంక అదోరకంగా, నన్ని హితులు విడిపోతున్నట్టు బరువుగా కళ్ళెత్తి చూసి మెల్లిగా తండ్రి ననుసరించింది.

పగలంతా గమించిన ఆ నిరంతరపథికుడు, సూర్యుడు అలసి ప్రయాణాన్నాపుచేసి విశ్రమించబోయేవైపుకు లోయలో చరచరా సాగిపోతున్న ఆ యిద్దర్నీ కనుచూపు దాటిపోయేవరకూ చూస్తూ అలా వుండిపోయాను. ఈలోపల ఆయువతి నాలుగైదు సార్లు వెనుదిరిగి చూడటం నేను గమనించాను. ★